

డిండి ప్రాజెక్టుకు నీళ్లు తెచ్చే బాధ్యత నాది:ఎమ్మెల్యే బాలు నాయక్

విశ్వంభర, డిండి :డిండి మండల కేంద్రంలోప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్. డిండి మండల కేంద్రంలోని కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో గురువారం ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు.డిండి ప్రాజెక్టు నీటి లభ్యత, ఆయకట్టు పరిస్థితులు, సాగునీటి అవసరాలు, ప్రస్తుత నీటి నిల్వలు, నీటిని అందించే మార్గాలపై అధికారులతో ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రధానంగా కరువు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుగా రాష్ట్ర నీటిపారుదల శాఖ పేర్కొంటోంది.

కల్వకుర్తి నుంచి డిండి ప్రాజెక్టుకు నీరు తీసుకొచ్చేందుకు సమన్వయం..

ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ. వర్షాలు సరిగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం నా దృష్టిలో ఉంది. డిండి ప్రాజెక్టులోకి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకురావడానికి ఆయా ప్రాంతాల ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటున్నాను. ఇప్పటికే వారితో మాట్లాడాను. డిండి ప్రాజెక్టుకు నీళ్లు రావడానికి అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నాను అని తెలిపారు.పది రోజుల్లో డిండి ప్రాజెక్టులోకి నీటిని తీసుకురావడానికి కృషి చేస్తా. డిండి ఆయకట్టు కింద ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు నా వంతు కృషి చేస్తాను. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.రైతులు పుకార్లను నమ్మొద్దు సోషల్ మీడియాలో, ప్రతిపక్షాల నుంచి వస్తున్న పుకార్లను రైతులు నమ్మవద్దని బాలు నాయక్ సూచించారు.డిండి ప్రాజెక్టులోకి నీళ్లు రావడం లేదని, రైతులకు సాగునీరు అందదని కొందరు చేస్తున్న ప్రచారాన్ని నమ్మాల్సిన అవసరం లేదు. రైతులకు వాస్తవ పరిస్థితిని తెలియజేయడంతో పాటు నీటి కోసం సంబంధిత అధికారులతో మాట్లాడతానన్నారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, దొంతినేని వెంకటేశ్వరరావు, ముత్యాల శశిధర్ రెడ్డి, గడ్డమీద సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా, సాగునీటి విడుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద బీఆర్ఎస్ భారీ ధర్నా
పోలీసుల బారికేడ్లను దాటి లోపలికి వెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణుల యత్నం

మిర్యాలగూడ, మేజర్ న్యూస్: రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ, రెండు పంటలకు సాగునీరు విడు దల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సూచనతో, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యం లో గురువారం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు మిర్యాలగూడ నియోజక వర్గం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్త లు, ప్రజలుతరలివచ్చారు.ధర్నాఅనంత రం బీఆర్ఎస్ నాయకులు ప్లాంట్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు భారీ బందోబస్తుతో బారి కేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకున్నారు.మొదట మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్లాంటు లోపలికి వెళ్లి సీఈని కలిసి ఎంత విద్యుత్ ఉత్పత్తిఅవుతుంది తదితర అంశాలనుఅడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన సమ యంలో విద్యుత్ సర ఫరా చేయడం తో పాటు, సాగుకు అవసరమైన నీటిని విడుదల చేయా లని డిమాండ్ చేశారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ రైతులకు అవసరమైన విద్యుత్అందడంలేదని ఆరోపిం చారు. తమ హయాంలో ఉద్యోగ అవ కాశాలు కల్పిస్తామని చెప్పామని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగా లను ఆంధ్రా వ్యక్తులకు అమ్ముకుం టోందని అయన విమర్శించారు.మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దామరచర్లమండలం లో 4 వేల మెగావాట్ల విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తే, చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం బొగ్గు సరఫరా చేయకుం డా అమ్ముకొని విద్యుత్ ఉత్పాదన లోఆటంకంకల్పిస్తోందనిఆరోపించారు. రైతుల పంటలు ఎండిపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, వ్యవ సాయానికి అవసరమైన విద్యుత్ ను సక్రమంగాఅందించాలనిఅయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంకెనా కోటిరెడ్డి,బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీం ద్ర కుమార్ నాయక్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్, ఫైళ్ల శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, తిప్పన విజయసింహా రెడ్డి, రాష్ట్ర నాయకులుపిల్లుట్లరఘు,నరసింహారెడ్డి, ఇస్లావాత్ రామచందర్ నాయక్, పల్లె రవికుమార్ , చింతల వెంకటే శ్వర్ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుర్గంపూడి నారాయణ రెడ్డి, మందడి సైదిరెడ్డి, ఎండి.యూసుఫ్, బైరం సంపత్, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, వీరకోటి రెడ్డి, అంగోతు హతిరాం నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, బాలాజీ నాయక్, కుర్ర శ్రీను,ఎండి.ఇలియాస్ ఖాన్, చౌగాని బిక్షంగౌడ్, వేలిచేటి రామకృష్ణ,మరేడ్డి,బండివెంకటేశ్వర్లు, సోముసైదిరెడ్డి,బాలసత్యనారాయణ, రాయికింది సైదులు, కొన కంచి సత్యనారాయణ, వింజం శ్రీధర్, బారెడ్డి అశోక్ రెడ్డి, పాశం నరసింహ రెడ్డి, లావుడి సుధాకర్ నాయక్, సంతోష్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్, రామావత్ వినోద్ నాయక్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, పెద్దపంగా సైదులు, చలికంటి యాదగిరి, నంద్యాల శ్రీరాంరెడ్డి, ఒగ్గు జానయ్య, గుగులో తు వీరబాబు, యర్రమల్ల దినేష్, ఎండి.షోయబ్, కొండరాపు బ్రదర్స్, రఫీ, బైరం గోపి, భూక్యా రాంబాబు, కొనకంచి శేఖర్, మాతంగి రవి, అనిల్ నాయక్, పునాటి లక్ష్మీ నారాయణ, పాచు నాయక్, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, లావూరి శ్రీను, ధనావత్ శ్రీను నాయక్, గడ్డం వెంకన్న, బాల శంకర్ నాయక్, మాలోతు కిషన్ నాయక్, మస్తాన్ నాయక్, శేక్ మస్తాన్, కోట్యా నాయక్, మారుతి వెంకట్ రెడ్డి, రాయరపు వెంకన్న, పాల్వాయి రాబర్ట్,పలసాని రాంరెడ్డి, కందుల నాగిరెడ్డి, హనిమి రెడ్డి, వంకుడోతు రవీందర్ నాయక్, టక్కు రమేష్ నాయక్, మాలవాత్ రవీందర్ నాయక్ తదితర బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు

విశ్వంభర, భువనగిరి ప్రతినిధి:మినీ మీటింగ్ హల్ లో గురువారం యాదాద్రి భువనగిరి జిల్లాలో పత్తి కొనుగోళ్లపై జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పత్తి సాగు, అంచనా దిగుబడి, మద్దతు ధర, కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం పత్తికి క్వింటాలుకు రూ.8,667 మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మద్దతు ధర సుమారు రూ.557 పెరిగిందని పేర్కొన్నారు.జిల్లాలో ఈ సంవత్సరం సుమారు 1.12 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరిగిందని, సుమారు 6.75 లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. దీని ద్వారా సుమారు 35 వేల మంది పత్తి రైతులకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉందని తెలిపారు.రైతులు తమ పత్తి ఉత్పత్తులను మద్దతు ధరకు విక్రయించుకునేలా జిల్లాలోని 13 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, తూకం, నాణ్యత పరిశీలన తదితర అంశాలను పర్యవేక్షిస్తూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, మార్కెటింగ్ అధికారి సారంగపాణి,సీసీఐ మహబూబ్‌నగర్ బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్, పత్తి జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ సభ్యులు, జిల్లా మార్కెటింగ్ అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారులి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని వేగవంతం చేయాలి
జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు

విశ్వంభర, భువనగిరి ప్రతినిధి:జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ఇంచార్జి కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు, సంబంధిత అధికా రులతో ఉన్నత స్థాయి సమీక్షా సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భం గా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి, లబ్ధిదారుల ఎంపిక, మంజూరులు, నిధుల విడుదల తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అర్హులైన గుడిసె దారులందరినీ గుర్తించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత మంజూరుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని సూచించారు.ఇండ్ల మంజూరు, నిధుల విడుదల లో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను అధిగమించేందుకు ఎల్3 స్థాయి నుంచి ఎల్1 స్థాయికి సడలింపు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీనివల్ల అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రయోజనాలు వేగంగా అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించి, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ అలివేలు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

గొర్రెల మార్కెట్ యార్డును వినియోగంలోకి తేవాలి

విశ్వంభర, చౌటుప్పల్: మున్సిపల్ కేంద్రంలో రూ.50 లక్షలతో నిర్మించిన గొర్రెల మార్కెట్ యార్డును వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని తెలంగాణ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వృత్తిదారుల కార్యాలయంలో గుణమోని ఐలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. మార్కెట్ యార్డులోని మంచినీటి బోరు, మోటారు, జీవాలకు ఏర్పాటు చేసిన నల్లాలు ధ్వంసం చేసి దొంగిలించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో మూగజీవాలకు నీటి తొట్లను ఏర్పాటు చేయడంతోపాటు మండల వద్దే వైద్యసేవలు, నట్టల నివారణ మందులు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పశువుల బీమా పథకాలను అమలు చేసి పెంపకందారులను ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం యూనియన్ డైరెక్టర్ బండారు నరసింహ, జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం, 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, మండల అధ్యక్షుడు భీమనగని బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు నారీ వెంకటేశం, గజ్జి పాండు, గడగోటి జంగయ్య, జెనిగల యాదయ్య, అరిగే బీరప్ప, గాజుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ హయాంలో యాదాద్రి
థర్మల్ పవర్ ప్లాంట్ లో భారీ అవినీతి

విశ్వంభర, మిర్యాలగూడ: యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వేదికగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియో జకవర్గరాజకీయాలుఒక్కసారిగా వేడెక్కాయి. మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి ధర్నాకు కౌంటర్ గా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ దామరచర్ల మండలం వీర్లపాలెంలోని ప్లాంట్ వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వైటిపిఎస్ నిర్మాణంలో బినామీ కాంట్రాక్టులు, కమీషన్ల పేరుతో కోట్ల రూపాయల అవినీతి జరిగిం దని ఆరోపించారు."కాళేశ్వరం ప్రాజెక్టు కేటీఆర్ కుటుంబా నికి ఏటీఎంగా మారితే, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావులకు ఏటీఎంలా మారింది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.బొగ్గు అందుబాటులో లేని ప్రాంతంలో కేవలం కమీషన్ల కోసమే ప్లాంట్ ను ఏర్పాటు చేశారని, దూర ప్రాంతాల నుంచి బొగ్గు తరలించడం వల్ల అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆరోపించారు.ప్లాంట్ కోసం భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు అన్యాయంజరిగిందని, స్థానికుల ప్రయోజనాలను పక్కనపెట్టి బీఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇప్పించుకున్నారని విమర్శించారు."గతంలో అవినీతికి పాల్పడ్డారని మేము ఆరోపిస్తున్న వ్యక్తులు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ప్లాంట్ సందర్శనకు వచ్చారు?" అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకప్రజలఅభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పనులను యుద్ధప్రాతిపదికనముందుకుతీసుకెళ్తున్నామని, నిర్మాణంలో ఉన్న నాలుగు యూనిట్లను పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని, త్వరలో ఐదో యూనిట్ ను ప్రారంభించే దిశగా కృషి చేస్తామని స్పష్టంచేశారు.భూనిర్వాసితులకు అండగా నిలిచి అర్హత మేరకు ఉద్యోగాలు లభించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. "నేను ఎవరికీ భయపడను, ప్రజల కోసం, నియోజకవర్గ అభి వృద్ధికోసంపోరాడుతాను" అని అన్నారు.ఈ కార్యక్ర మంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలు, బాలికలపై దాడులను అరికట్టాలి

విశ్వంభర, బర్కత్ పుర : మహిళలు, బాలికలపై దాడులు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం హైదరా బాద్ బర్కత్ పురలో శ్రీ ఆకాష్ విద్యార్థినులతో కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడారు. మహిళలకు ఇళ్లు, పాఠశాలలు, కళాశాలలు, పని ప్రదేశాలు, రోడ్లు, ప్రజా రవాణా, పార్కులు, పర్యాటక ప్రాంతాల్లో భద్రత కల్పించాలని కోరారు. మహిళలపై హింసకు దారితీస్తున్న కారణాలను గుర్తించి ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని, విద్యాసంస్థల్లో స్త్రీ-పురుష సమానత్వం, మహిళలను గౌరవించే సంస్కృతి, రక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. నగర శివారు ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలల వద్ద పోలీసు పెట్రోలింగ్‌ను పటిష్టం చేసి విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలు స్వేచ్ఛగా, గౌరవంగా జీవించే హక్కును కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లెనిన్, భారత్, ప్రవీణ్, కార్తిక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

విశ్వంభర, వలిగొండ: ఈనెల 27నయాదగిరిగుట్టలోజరిగే ఉద్యమ కారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవాధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి లు పిలుపునిచ్చారు. గురువారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల ఆకాంక్షలకై గత తొమ్మిది సంవత్సరాలుగా డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ఉద్యమకారుల హక్కులను మేనిఫెస్టోలో పెట్టించిన ఘనత ఉద్యమకారుల పోరందేనని, ఈనెల 27న యాదగిరిగుట్టలో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రాంగణంలో జరిగే తొమ్మిదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండి ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారుడు బొడిగె సుదర్శన్ గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి,కదిరేణి స్వామి, ఐటి పాముల పుష్పమ్మ, కన్నె కంటి శ్రీనివాసచారి, కొండూరు శ్రీరాములు, సత్తయ్య, పల్లెర్ల రామచంద్రం, దండ మల్లికార్జున్, ఉక్కుర్తి స్వామి, పారుపల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత- పచ్చదనం కార్యక్రమం

విశ్వంభర, రామన్నపేట: జాతీయ సేవా పథకం దినోత్సవం సంద ర్భంగాగురువారంయాదాద్రి భువన గిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీ య సేవా పథ కం రెండు యూనిట్ల ఆధ్వర్యంలో 'పరిశుభ్రత పచ్చదనం' కార్యక్ర మం జరిగింది. ఈ కార్యక్రమా న్ని ఉద్దేశించి కళాశాల ప్రధానాచార్య లు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ, జాతీయ సేవా పథకం ద్వారా దేశవ్యాప్తంగా ఆయా కళాశాలలో చదివే లక్షలాది విద్యార్థులు సేవా దృక్పథాన్ని పెంపొందించుకొని ఉత్తమ పౌరులుగా రాణిస్తున్నారని అన్నారు. 'నా కోసం కాదు మీకోసం' అను నినాదంతో ఎందరో విద్యార్థులు జాతీయ సేవా పథకంలో వాలంటీర్లుగా చేరి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే ఈ రోజు కళాశాలలో పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ జె.చిన్నబాబు, డాక్టర్ జి.సునీతతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోషక ఆహారమే పిల్లలకు శ్రీరామరక్ష: డిపిఎం సోమయ్య

విశ్వంభర , కనగల్ : మహిళా సాధికారత కోసం కృషి చేయాలని డిపిఎం సోమయ్య , సిడిపివో చంద్రకళ అన్నారు. గురువారం 9వ పోషణ మాసంలో భాగంగా కనగల్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, అవగాహన సమావేశా న్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాల న్నారు. ఆర్థికంగా మహిళలను బలోపేతం చేయాలన్నారు. మద్యపాన నిషేధం, మహిళలకు రక్షణ, మహిళలపై జరుగుతున్న హింసలను సహించేది లేదన్నారు. బృణ హత్యలు, బాల్యవివాహాలను నిషేధించడం, పోషకాహారాల పై, ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోషకారాలు తీసుకో వడం వలన గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు జీవన ప్రమాణ స్థాయిని పెంచుకోవచ్చు అన్నారు. మహిళలు సంపూర్ణ అక్షరాస్యత సాధించాలన్నారు. చదువే జీవితానికి వెలుగు అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఆఫీస్ బేరర్ రాజేశ్వరి, ఏపిఎం మహేశ్వర రావు, అంగన్వాడి సూపర్వైజర్లు మంజుల, శ్రీలత, సీసీలు విజయ, ప్రభాకర్, ఇదయ్య, నిజాత, అకౌంటెంట్ లలిత, కంప్యూటర్ ఆపరేటర్ ధనలక్ష్మి , అంగన్వాడి టీచర్లు, వివో ఏలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణనాధుని శోభాయాత్ర
చెల్లయ్య గూడెంలో లడ్డువేలం..వేలం దక్కించుకున్న శేఖర్ రెడ్డి, శ్రీహరి

విశ్వంభర, కనగల్: భక్తిశ్రద్ధలతో గణేష్ శోభాయాత్రను మండలంలోని చెల్లయ్య గూడెం, కనగల్ అంబేద్కర్ కాలనీ వాసులు ఘనంగా నిర్వహించుకున్నారు. అంతకుముందు మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణతో అమర్చిన వాహనాలను గణనాథుని డప్పు చప్పుడు నడుమ, కోలాటం ఊరేగింపు నిర్వహించి సమీప చెరువులలో నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. ఆయా కార్యక్రమాలలో మాజీ సర్పంచులు నర్సింగ్ సునీత కృష్ణయ్య గౌడ్, పుష్పలత నరహరి, ఉప సర్పంచ్ మండలి చంద్రయ్య, మాజీ వార్డు మెంబర్ నలబోలు సైదిరెడ్డి, ఏ టెలీ కిరణ్, శ్రవణ్, మండలి నాగరాజు, మండల నరసింహ, వెంకన్న, జనార్దన్, రాయల రవి,ప్రేమ్ సాగర్, శ్రవణ్, గాజుల శేఖర్, సుధీర్, రాయల ముత్తయ్య, రాయల రాములు, గాజుల వినోద,చిన్న కృష్ణ, సాయి, గాజుల శేఖర్, రాయల రాములు, సభ్యులు తదితరులు ఉన్నారు. ఇదిలా ఉంటే చెల్లె ఈగూడెం, అంబేద్కర్ కాలనీలో నిర్వహించిన వినాయక లడ్డు వేలం పాట పాడి పిన్నపురెడ్డి శేఖర్ రెడ్డి దంపతులు, సిద్ధార్థ రెడ్డి, మురుసు శ్రీహరి వేలమును దక్కించుకున్నారు.

నాగరాజునుపరామర్శించిన జగదీష్ రెడ్డి,భాస్కర్ రావు

విశ్వంభర, మిర్యాలగూడ: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మిర్యాలగూడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నబీఆర్ఎస్ నాయకులు ఎలుగు బెల్లి నాగరాజు ను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పరామర్శిం చారు.నాగరాజు త్వరగా కోలుకోవా లనిఆకాంక్షించారు. ఆయనకు అందిస్తున్న వైద్య సేవల గురించి వైద్యు లను అడిగితెలుసుకున్నారు .మెరుగైనవైద్యంఅందించాలనివైద్యులకుసూచించారు.

అక్టోబర్ 3న జర్నలిస్టులకు ఏ ఐ, సోషల్ మీడియాపై వర్క్ షాప్

విశ్వంభర, నల్లగొండ: అక్టోబర్ 3న నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నల్గొండ డివిజన్ పరిధిలోని జర్నలిస్టులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సోషల్ మీడియాపై వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వర్క్ షాప్ కు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, సోషల్ మీడియాలో నిష్ణాతులైన రిసోర్స్ పర్సన్లు హాజరవుతారని, ఉదయం ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పై, సాయంత్రం సోషల్ మీడియాపై వర్క్ షాప్ ఉంటుందని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. నల్గొండ డివిజన్ పరిధిలోని జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.